## మరపురాని సంఘటన

# అమ్మ చలవతోనే అమ్మనయ్యాను!



**మా** పెళ్లి పెద్దలు నిర్ణయించి *1999*లో జరిపించారు. ఎంతో ఆనందంగా మా వివాహం జీవితం ప్రారంభమైంది. మూడేళ్లు దాటేకా పిల్లల గూర్చి చింతన మొదలయింది. మా జీవితంలో ఒక చిన్నారి వస్తుందా అని ఎదురుచూపు. డాక్టర్ చెకప్‌లు మొదలయ్యాయి. ఆ టెస్టు ఈ టెస్టు అంటూ డాక్టర్లచుట్టూ తిరిగేము. అన్ని టెస్టులు అయ్యాక టెస్టు ట్యూబ్ బేబి మీకు శరణ్యం అని కొందరు డాక్టర్లు చెప్పడంతో ఒక్కసారి షాకుతిన్నాము. ఇద్దరం చాలా కృంగిపోయి దేవుడిపైనే భారం వేసి జీవితం గడపసాగాము.

ఆ సమయంలో మా నాన్నగారు ఋషిపీఠ పుస్తకంలో డా। గాయత్రీదేవి సలహాలు చదివి మాకు తెలియజేయడం, ఆవిడ సలహాను పాటించి చెప్పిన మందు వాడడంతో వెంటనే నేను గర్భవతిని అవడంతో అన్నీ ఒక మిరాకిల్‌గా జరిగిపోయింది. గర్భవతి అవడంతో నాకు అనారోగ్యం మొదలై తొమ్మిది నెలలు బెడ్‌రెస్ట్ కావాలని డాక్టర్లు చెప్పారు. అనుకోకుండా అదే సమయంలో మా శ్రీవారికి ఒక సంవత్సరం ఫారిన్ వెళ్ళవలసి రావడంతో తొమ్మిది నెలలు నేను మా అమ్మ, నాన్నగారి దగ్గర పుట్టింట్లో గడపవలసిరావడం ఒక అదృష్టంగా కలసివచ్చింది. నన్ను ఒక చిన్న పాపాయిలా కంటికి రెప్పలా మా తల్లిదండ్రులు కాపాడి ఒక పండంటి పాపాయిని నా చేతికి అందించేసరికి నాకు ఆశ్చర్యంతోపాటు ఒక కలగా తోచింది. అమ్మ నా కోసం చేసిన సేవలు ఎంత చెప్పినా తక్కువే. తొమ్మిది నెలలు నేను పడ్డ కష్టం అంతా నా చిన్నారిని చూసిన మరుక్షణం మరచిపోయాను. నేను ఈ జన్మలో ఒక బిడ్డకు తల్లిని అవుతానా లేదో అని కొట్టుమిట్టాడుతున్న సమయంలో భగవంతుడు డా। గాయత్రీ దేవి రూపంలో నాకు వరమిచ్చి నన్ను తల్లిని చేసారు. నా తల్లిదండ్రులు, డాక్టరుగారి ఋణం జీవితంలో తీర్చుకోలేనిది. ఇది నా జీవితంలో మరిచిపోలేని సంఘటనగా భావిస్తున్నాను.